కథ

**ఎ.రాజరాజేశ్వరి**

# అయ్యబాబోయ్...!!

అప్పుడే ఆఫీసు నుంచి వచ్చి అలసటగా కూర్చు న్నాను.

"రండి.. రండి.. వచ్చేసారా! మీ కోసమే ఎదురుచూ స్తున్నాను" అని హడావిడిగా కాఫీకప్పుతో వచ్చింది నా శ్రీమతి సుప్రియ.

కదవల కొద్దీ చిరునవ్వులు ఒలకపోస్తున్న ఆమె వైపు అనుమాన దృక్కులతో చూశాను.

'దీని భావమేమి? తిరుమలేశా! కొంపదీసి ఏ చీరకో, నగకో టెండరు కాదు కదా! ఆ రెండూ పూజ వంకతో కిందటి నెలలోనే కొనిపించుకుంది. బహుశా వాటికన్నా విలువైనది, ముఖ్యమైనదీ కాబోలు! అడిగేస్తే పోలా..!' ఆలోచనా ప్రవంతిలో కొట్టుకుపోతున్న నన్ను,

"ఏమండీ... మరేం..." అంటూ గోముగా పిలు స్తున్న ఆమె పిలుపు వాస్తవంలోకి తెచ్చింది.

సుప్రియ పిలుపు వినిపించుకోనట్లుగా కాఫీ శ్రద్ధగా తాగుతుంటే, ఆమెకి ఒళ్లు మండింది.

"ఇంతలా గొంతు చించుకు పిలుస్తున్నా పలకరే మిటి?" అని నా మీద ఖస్సుమనబోయి, అంతలోనే తన కోపాన్ని కంట్రోలు చేసుకుంది.

దాంతో నాకు పూర్తిగా అర్థమయిపోయింది. ఇంత సౌమ్యంగా ఉందంటే, నన్ను బాగా కాకా పట్టి తన దారి లోకి తెచ్చుకునే వ్యవహారమేనని.

"ఏమండీ..." అంటూ మళ్లీ పిలుస్తున్న ఆమె వైపు కాస్త విసుగ్గా చూశాను. "ఎందుకలా నసపెడతావు? విషయమేమిటో చెబితే నేను కాస్త ప్రెషప్పయి పేపరు చదువుతాను."

ఆమె రుసరుసలాడింది.

"నేను చెప్పే విషయం విన్నాకా పేపరే చదువుతారో జుట్టే పీక్కుంటారో మీ ఇష్టం!"

సుప్రియ మాటలకు కాఫీ పొలమారింది. "నాన్చక విషయమేమిటో చెప్పు" అన్నాను ఆతృతగా.

ఆమె మొహంలో మందహాసం ప్రత్యక్షమయింది.

"మరేం లేదండీ...! జస్ట్.. మీరొచ్చే ముందే మా అన్నయ్య ఫోన్ చేశాడు. రేపటి నుండీ ఒక వారం రోజులు పిల్లలకు సెలవులట. మనతో గడపాలని ఇక్క డికి వస్తున్నట్లుగా చెప్పాడు. మనం ఊర్లోనే ఉన్నామని కన్‌ఫామ్ చేసుకుని చాలా సంతోషపడిపోయాడు. వెర్రి వెధవ! నేనంటే ఎంత ప్రేమో!" అంది పరవశంగా.

నెత్తిన బాంబు పడ్డట్టుగా ఉలిక్కిపడి కాఫీ కప్పు కాస్తా జార్చేయడంతో భళ్లున బద్దలయ్యింది.

"అయ్యో... అయ్యో...! బంగారం లాంటి కప్పు మా అన్నయ్య ప్రేమగా కొనిచ్చాడు. అలా పగలకొట్టేశారే మిటి?" అంది కినుకగా.

నా శ్రీమతి వైపు పళ్లు కొరుకుతూ చూశాను. "నీ అన్నయ్యనబడే ఆ సత్తిగాడు (సత్యం) ఎదురుగా ఉంటే వాడి బుర్ర రామకీర్తన పాడించాలనుంది. వాడేనా! ఆ కోతి వెధవలు పండుగాడు, బుజ్జి కూడా దిగబడుతు న్నారా?"

నా మాటలకు సుప్రియ కళ్లల్లో నీళ్లు గిర్రున తిరి గాయి.

"అంతేలెండి! మా పుట్టింటి వాళ్లంటే మీకు మొదటి నుండీ చులకనే! మీ బుద్ధి ఇలాటిదని తెలిస్తే, వాళ్లని రావద్దని చెప్పి అవమానపడేదాన్ని" అంది కోపంగా అక్కడ నుండీ వెళ్లిపోతూ.

ఏం చేయాలో అర్థంకాక తలపట్టుక్కూర్చున్నాను.

అయ్యబాబోయ్...! క్రిందటి సంవత్సరం దసరా సెలవులకని వచ్చి, ఆ పిల్ల దెయ్యాలు చేసిన అల్లరి, తగ లేసిన వస్తువులు తలచుకుంటే ముచ్చెమటలు పోస్తు న్నాయి? ఈసారి మళ్లీ వారం రోజులంటే ఇల్లు కిష్కింధ కాండే. ఆ పిల్ల దెయ్యాలను తలుచుకోగానే ఒక సంవ త్సరం వెనక్కి తిరిగి, వాళ్ల రాక నా కళ్ల ముందు మెది లింది.

"ఏమండీ... రేపుదయం స్టేషనుకెళ్లాలి. దసరా సెల వులకి మా అన్నయ్య, వదిన, పండు, బుజ్జి అంతా వస్తు న్నారు. ఎన్నాళ్లయిందో వాళ్లని చూసి" అని సుప్రియ మురిసిపోతూ చెప్పింది.

నాక్కూడా వారి రాక ఉత్సాహంగా అనిపించింది. పిల్లలను చిన్నప్పుడెప్పుడో చూశాను. ఇన్నాళ్లూ ఎక్కడో దూరంగా చిన్న పల్లెటూర్లో ఉండి, బదిలీ మీద విజయ వాడ వచ్చారు.

పల్లె జీవితం విసిగిపోయి ఉన్నారేమో! రాష్ట్ర రాజ ధాని దర్శించినట్లుంటుందని, కుటుంబ సమేతంగా ఇక్కడికి వేంచేశారు. అంతవరకూ బాగానే ఉంది.

చుట్టాల తాకిడి మా ఇంటికి ఎప్పుడో కానీ ఉండదు. అంతా ఎక్కడెక్కడో ఉన్నారు.

మాది మరీ... లగ్జరీ బ్రతుకు కాకపోయినా వచ్చే ఆదాయం కంఫర్టబుల్‌గా జీవించడానికి, ఉన్నదాంట్లో భవిష్యత్తు కోసం దాచుకుందికి సరిపోతుంది.

అందుకే వారి రాక మాకంతగా ఇబ్బందనిపించ లేదు. మేమే కాక మా పిల్లలు నాని, చిట్టి కూడా వారి రాక కోసం సంతోషంగా ఎదురుచూశాం.

అతిథులను తీసుకురావడానికి కారేసుకుని స్టేషను కెళ్లాను. నన్ను చూసి సంతోషంతో ఉబ్బితబ్బిబ్బ య్యారు.

"బ్రతికించావు బావా.. రిసీవ్ చేసుకుందుకొచ్చి నువ్వు రాకుంటే, ఈ మహా నగరంలో ఆటోలో మీ ఇల్లు వెతుక్కుంటూ రావడం మా వల్ల కాని పని."

ఆ ప్రశంసకి చిరునవ్వు నవ్వి, పిల్లలను పలకరించ బోయాను. పండుగాడు సీరియస్‌గా కారు వైపు పరిశీల నగా చూస్తున్నాడు.

బుజ్జి నా వైపు వింత గ్రహం నుండీ తప్పించుకొ చ్చిన మనిషిలా చూస్తూ, నేను దగ్గరికి రాగానే అప్పటివ రకూ తన వెనకాల దాచిపెట్టుకున్న పిచికారీతో బాగా చిక్కగా ఉన్న రంగు నీళ్లు నా మొహం మీద, నా బట్టల మీద జల్లేసింది. కళ్లు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఎంతో ఇష్టపడి కిందటి నెలలోనే నాన్న ఖరీదయిన వైట్ డ్రెస్ కాస్తా రంగు మారింది. వెంటనే కార్లో ఉన్న మంచి నీళ్ల సీసాతో కళ్లు కడుక్కున్నాను. ఏదో ఘనకార్యం చేసి నట్లు నన్ను చూసి నవ్వుతున్న నా సాలా.. గాడిని రెండు పీకాలనిపించింది.

ఎలాగో కళ్లు తుడుచుకుని డ్రైవింగ్ సీట్లో కూర్చో బోతుంటే నన్నొక నెట్టు నెట్టి, పండుగాడు ఆ సీటాక్ర మించేశాడు "కారు నేనే నడుపుతా" నంటూ.

పట్టుమని పదేళ్లు లేని వాడు డ్రైవ్ చేస్తానంటే ఆశ్చ ర్యమనిపించి- "ఇంత చిన్న వయసులో కారు డ్రైవింగ్ నేర్పించావంటే చాలా గ్రేట్! నీ అభిరుచి అభినంద నీయం" అన్నాను నాటక ఫక్కీలో.

నా మాటలకు వాడు ముసిముసిగా నవ్వుతూ, "అదేం లేదులే బావా! మా పండుగాడికి ఏ విషయాన్న యినా స్వంతంగా సాధించాలనే పట్టుదల వాడికి."

ఆ మాటలకు ఖంగు తిన్నాను. "నీ ప్రయోగాలు ఈ ట్రాఫిక్‌లో చేస్తే పరలోక యాత్ర చేస్తాం" అని లెమ్మని ఎంత బ్రతిమాలి, బుజ్జగించినా కదలడే! బూచాడు, పోలీసుకి కూడా లొంగకపోతే నా పక్కనే కూర్చోపెట్టు కుని డ్రైవింగ్ నేర్పిస్తాననేసరికి చటుక్కున పక్కసీట్లోకి జరిగాడు.

బ్రతుకు జీవుడా! అని ఆనందంగా నా సీట్లో కూర్చు న్నాను. కానీ ఆ ఆనందం క్షణాల్లో ఆవిరయిపోయింది. పేరుకి పక్క సీట్లోకి మారినా బ్రేక్, క్లచ్ తన రెండు కాళ్లు వేసి వాడి కంట్రోల్‌లో పెట్టుకుని, బండి స్టార్టు చేయమన్నట్టు నా వైపు ఓ చూపు విసిరాడు.

ఆ అల్లరి అంతం కాదిది ఆరంభం అని ఆ క్షణంలో నాకర్థం కాలేదు.



ఆ రోజు నాకు ఆఫీసులో ఆడిట్ ఉండటం వలన సెలవు పెట్టడం కుదరక, వాళ్లని రెస్టు తీసుకోమని చెప్పి నేను ఆఫీసుకెళ్లిపోయాను.

పిల్లలకు చాక్లెట్లు, బిస్కట్లు, కార్టూన్ సి.డి.లు అన్నీ పట్టుకుని ఇల్లు చేరాను.

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ఇవాళ ప్రోగ్రామేదీ లేదని నా పిల్లలు ట్యూషన్స్‌కి వెళ్లుంటారు.

నా భార్య, వదిన లక్ష్మీప్రసన్న వంటింట్లో చేరి వంట హడావిడిలో ఉన్నారు.

సత్యం రెండు కాళ్లు జాచుకుని తీరిగ్గా టీవీ చూస్తున్నాడు.

పండు, బుజ్జి ఎక్కడున్నారో! బహుశా! ఆడుకుందుకు వెళ్లుంటారనుకుంటూ, నా రూములోకి అడుగుపెట్టాను.

ఆ పిల్ల కోతులు చేస్తున్న పని చూసి కెవ్వున కేక పెట్టాను.

ఎప్పటి నుండో దాచి పెట్టుకున్న ఆపాత మధురాలనబడే అపురూప గీతాలు సి.డి., కేసెట్ల రూపంలో భద్రపరచుకున్నవి వెతికి మరీ పట్టుకుని ఒక్కటి కూడా వదలక అన్నీ కిందన పడేసి సి.డి.ల మీద రాతలు, గీతలు చేసేశారు. కేసెట్లలోని టేపంతా బయటికి లాగి ఏమయినా కనిపిస్తుందేమో నన్నట్లు పరిశీలనగా చూస్తున్నారు.

ఊలు దారపు ఉండల్లా ఆ టేపులు చూసేసరికి నా బి.పి. సర్రున పెరిగిపోయి, "ఏం పని రా ఇది..." అని పండుకుని ఒక్కటేశాను. నా కోపం చూసి బుజ్జి అక్కడినుండీ పారిపోయింది.

నేను కొట్టినందుకు ప్రతిగా.. వాడు తిట్టిన తిట్లకు నా రెండు చెవుల్లో కరిగించిన సీసం పోసినట్లయ్యింది.

పారిపోయిన బుజ్జి వార్త చేరెయ్యడంతో అంతా ఒక్క పరుగున అక్కడికి వచ్చి చేరారు.

వాడమ్మ (ఇది బూతు కాదు) చటుక్కున పండుగాడి నోరు మూసింది.

మా సత్తిగాడు కొడుకు ప్రతాపానికి కిచకిచలాడారు.

వాడి నవ్వు చూసి నా అరికాలి మంట నెత్తికెక్కింది.

"ఇంత బండబూతులెలా నేర్చుకున్నాడురా! ఛీ..." అన్నాను.

"ఏముంది బావా! ఆ పల్లెటూర్లో మూడేళ్లుండి ఏ

దారీ లేక అక్కడున్న ఒకే ఒక స్కూల్లో చదివించాం. అన్ని రకాల పిల్లలూ అదే స్కూల్లో కలిసి చదవడం వలన పైసా ఖర్చు లేకుండా.. ఇంత పాండిత్యమ బ్బింది" అన్నాడు నవ్వలేక అవస్థపడుతూ.

"చూడండి ఒక్కటి కూడా వదలక ఇవన్నీ ఎలా తగ లేశారో" అని బాధగా అనడంతో.. నా మొహం చూసి సుప్రియతో సహా అంతా చల్లగా జారుకున్నారు.

ప్రయాణపుబడలిక వలన త్వరగా భోజనాలు చేసి అంతా నిద్రపోవడంతో తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాను.

ఇంకే వస్తువులూ నాశనం కాకుండా త్వరత్వరగా వాళ్లకి సిటీ చూపించేసి, వాళ్లని బండెక్కించేస్తే నా మర్యాద దక్కుతుందనిపించి శలవు పెట్టుకున్నాను.

నిన్న చేసిన అల్లరిని క్షమించేసి "టిఫిన్లు తినేసి బయ టికెళదాం" అని అనౌన్సు చేశాను.

ఆ మాటలకు అందరిలో ఉత్సాహం వచ్చేసింది.

మా ఆవిడ చేసిన ఉప్మా పెన రట్టు సర్వ్ చేయడానికి హెల్పు చేస్తానంటూ కిందటి నెలలో ముచ్చటపడి కొనుక్కున్న లావో పాలా డిన్నరు సెట్టున్న షెల్ఫ్ అందక, దుమ్ము పట్టకుండా వాటి మీద కప్పిన గుడ్డను ఒక్క గుంజు గుంజాడు. ఆ గుడ్డతో పాటుగా ప్లేట్లన్నీ నేలను తాకి భళ్లు...మన్నాయి.


వాళ్లమ్మ వాడిని కొట్టబోయి, వాడు చదివే బూతు పురాణానికి జడిసి ఆ ప్రయత్నం విరమించు కుని నా వైపు దీనంగా చూసింది.

నాకు కూడా వాడంటే మనసులో ఒక విధమైన వెదురు కలగడంతో వాడిని ఏమనక మింగే సేలా మాత్రం చూసి నా కోపాన్ని దిగమింగాను.

ఎలాగో టిఫిన్లు కానిచ్చి బయలుదేరాం. వాడు డ్రైవింగ్ సీటు ఆక్ర మించకపోతే బలవం తాన వెనక్కు నెట్టి స్టీరింగ్ చేజిక్కించుకు న్నాను.

ముఖ్యమైన టూరిస్టు ప్లేసులు చూసి లంచ్ కోసం ఒక మంచి హోట ల్‌లోకి ప్రవేశించాం.

మాంచి.. ఆకలి మీదుండడం వలన మెనూ చూసి ఎవరికి కావల్సిన తిండి వాళ్లార్డరి చ్చుకున్నాం. పండు, బుజ్జి వెయిటర్ని ఒకాట ఆడించారు.






ఆబగా చాలా అయిటమ్స్ తెప్పించేసి. కనీసం వాటిని టచ్ చేయలేదు. కొన్ని ఎంగిలి చేసి వదిలేశారు. అంత ఖరీదు పెట్టి కొన్నవి పారేయలేక తినలేక పెద్దవా ళ్లమంతా అవస్థపడ్డాం.

త్వరగా తినేసిన బుజ్జికి ఏం చేయాలో తోచక, ఫోర్కులతో ఆడడం మొదలెట్టి అంతటితో ఆగక కూర్చున్న కుషన్ సీటుని పరపర కోసింది. ఎవరైనా చూస్తారేమోనని భయపడ్డాను. అంతా బిజీగా ఉండ దంతో, హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నాను.


బిల్లు రెండువేలయింది. బావమర్దిగాడు బాత్రూము వంకతో తప్పుకోవడంతో బిల్లు మొత్తం నేనే చెల్లిం చాను. ఇంకా నయం! బుజ్జి చేసిన పని గమనించుంటే ఇంకా రెండు వేలు పైనే వడ్డించేవారు.

ఎగ్జిబిషన్‌లో చిన్నాచితకా వస్తువులు కొంటూ నాలుగు వేలు వదల్చడంతో ఇక వీళ్లని తీసుకొని ఊరి మీద పడడం కొరివితో తలగోక్కున్నట్లే... అని బుద్ధి తెచ్చుకుని, ఆ మర్నాడు ఆఫీసుకెళ్లబోతూ ఆ కోతి మూక అల్లరి చేయకుండా కంట్రోల్‌లో ఉంచమని సుప్రి యకి చెప్పి మరీ వెళ్లాను.

నా పిల్లలు ట్యూషన్‌కి వెళ్తే బుజ్జి పేపర్లు ముందేసు కుని బుద్ధిగా రంగు పెన్సిళ్లతో బొమ్మలు, గీతలు సృష్టి స్తోంది.

## అక్క కాపురం కోసం..

కరిష్మాకపూర్‌కి భర్తతో వచ్చిన విభేదాలు తొలగిపోయి కాపురం చక్కగా సాగుతోందిప్పుడు. అందుకు ముఖ్య కారకురాలు కరిష్మా చెల్లెలు కరీనాయేట. అక్క కాపురం విచ్ఛిన్నం కాకూడదని, వారి కూతురి కోసమైనా ఇద్దరూ కలిసి వుండాలని మనస్ఫూర్తిగా కోరుకున్న కరీనా- ఇటు అక్కకి, అటు బావగారికీ నచ్చచెప్పి కథ సుఖాంతమవడంలో ప్రధాన పాత్ర పోషించిందన్న సంగతి ఈమధ్యే వెలుగులోకి వచ్చింది. ఇలా కాపురాలు నిలబెట్టే వాళ్లు ఎంతమంది వుంటున్నారీ రోజుల్లో. నిజంగా కరీనాని అభినందిం చాల్సిందే!




పండు సీరియస్‌గా కంప్యూటర్ ముందు కూర్చుని గేమ్స్ కాబోలు ఆడుతున్నాడు.

పాపం! సుప్రియ! నేను చెప్పినట్లుగా పిల్లలు అల్లరి చేయకుండా కంట్రోల్‌లో ఉంచడానికి ఎన్ని తంటాలో పడి చివరికి ఈ విధంగా వారిని లొంగదీసింది కాబోలు!

కుతూహలం ఆపుకోలేక బుజ్జి ఏం బొమ్మలే స్తుందా! అని తొంగి చూసి, కెవ్వు..మని కేక పెట్టాను.

నా ఆఫీసుకి సంబంధించిన ముఖ్యమైన కాగితాలు అవి. అంగుళం కూడా వదలక బొమ్మలంటూ పిచ్చి గీతలు గీసేసింది.

నసాళానికంటిన కోపంతో సుప్రియ మీద అరి చాను.

"దాన్ని పట్టించుకోక ఏం చేస్తున్నావని?"

"నేను పనిలో ఉన్నప్పుడు డ్రాయింగు కోసం పేపర్ల డిగింది. పిల్లల బుక్ షెల్ఫులో ఉన్నాయి తీసుకోమంటే, మీ షెల్ఫులో నుండీ తీస్తుందనుకోలేదు" అంది బిక్కమొ గమేసుకుని.

నా పాస్‌వర్డ్ ఎలా పట్టాడో కానీ ఇంటర్నెట్ ఓపెన్ చేసి, అడ్డమైన ఫోల్డర్సు ఓపెన్ చేసి వైరస్‌లు పట్టిం చాడు.

ఏం చేశాడో కానీ... ఫైల్సన్నీ కరప్టయిపోయి ఓపెన్ కావడం లేదు. కాగితాలు పాడయినా, కంప్యూటర్‌లో సేవ్ చేశానన్న నా సంతోషం బెలూన్లా పగిలిపోయింది.

"నా పాస్‌వర్డ్ ఎలా దొరికింది? నెట్ ఎందుకు ఓపెన్ చేశావు?" అంటూ అరిచాను.

"నువ్వు డైరీలో రాసుకున్నావుగా! అది చూశాను" అన్నాడు పౌరుషంగా.

డైరీ అక్కడుంచడం నాదే పొరపాటు! బుర్రుపయోగించి ఇంతకి తెగిస్తాడనుకోలేదు. ఈ వెధవలు ఇంకా నాలుగు రోజులుంటే... నాకు పిచ్చెక్కడం ఖాయం.

'అయ్యబాబోయ్...!' ఇంక భరించడం నా వల్ల కాదు.

నా మనసు చదివినట్లుగా సత్యం అన్నాడు. "మా వలన చాలా ఇబ్బందిగా ఉంది. మేము ఎల్లుండి వెళ్లిపోతాం బావా..." అన్నాడు.

నేను అంగీకార సూచకంగా మౌనం వహించాను.

"ఎలాగూ వెళ్లిపోతున్నారు కదా! వాళ్లకి బట్టలు కొనాలి" అని సుప్రియ గొణిగింది.

సిటీలో పేరున్న బట్టల షాపుకెళ్లాం. నేను ఇంటి దగ్గర చేసిన వార్నింగులు అన్నీ గాలికొదిలేసి, అన్నా, వదిన రాక రాక వచ్చారంటూ ఖరీదయిన బట్టల మీద పడింది.

కొన్నవి ఒక్కో జతయినా చూసినవి చాలానే ఉన్నాయి.

ఈ రాలుగాయి పిల్లల వలన ఏ ట్రబులూ రాలేదని ఆనందిస్తూ.. బిల్లు పే చేస్తుంటే పండు, బుజ్జిలను పట్టుకున్నారు.

వాళ్లు చేసిన ఘనకార్యమేమిటంటే-

మేము బట్టలు ఎంచుకునే హడావిడిలో ఉండగా వారిద్దరూ అక్కడి నుండీ జారుకుని అటూఇటూ తిరగ సాగారు.

ఇక్కడే ఉన్నారు కదా అని మేము కూడా అంతగా పట్టించుకోలేదు.

వచ్చిన రోజు నా మొహాన రంగునీళ్లు కొట్టినట్లుగా తన దగ్గర దాచి ఉంచిన బాటిల్‌లోని రంగునీళ్లు కొత్త బట్టల మీద పిచికారీ చేసింది. ఈ రంగుల పిచ్చేమిటో! దానికి.

పండుగాడు అటూ ఇటూ తిరుగుతూ ఖరీదయిన రెండు బొమ్మలు పగలకొట్టాడు.

ఆ దృశ్యాలు వీడియో కెమెరాలో రావడంతో కౌంటరు దగ్గర తమకి జరిగిన నష్టానికి డబ్బు కట్టుకుని పట్టుకున్నారు.

శృతిమించిన వారి అల్లరికి ఒళ్లు మండి, నేను కొన్న బట్టలకు మాత్రమే పే చేశాను.

గత్యంతరం లేని మా సత్తి గాడు పిల్లలను తిట్టుకుంటూ మొదటిసారిగా డబ్బు తీశాడు.

క్రమ శిక్షణ లేకుండా అలా పెంచి నందుకు



## గ్లామరస్ రమ్యా ఆంటీ!

వయసు పెరిగేకొద్దీ గ్లామర్నీ పెంచుకునే తారలు చాలా తక్కువే. అలాంటి వారిలో రమ్యకృష్ణని కూడా చేర్చాలి. హీరోయిన్‌గా ఒక ఊపు ఊపిన తర్వాత కాస్త వయసుకి తగిన పాత్రలు వేస్తూ ఈమధ్య తెరమరుగైన రమ్య- ఇప్పుడు ఇటు తెలుగు అటు తెలుగులోనూ తనదైన ఇమేజీకి తగ్గట్టు పాత్రల్ని పోషించడానికి రెడీ అయింది. తమిళంలో అయితే 'ఆరుముగమ్' అనే సినిమాలో ఓ పవర్ ఫుల్ పాత్రని పోషిస్తూ రీ ఎంట్రీ అవుతోంది రమ్య. ఇటీవలే తన 41వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన రమ్యకి నిజంగా అన్నేళ్లా? అని ఆశ్చర్యపోయేలా వుంటుందామె! తిరిగి తనదైన నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునే ప్రయత్నాల్లో వుంది రమ్య.

బాగా అయిందని చాలా సంతోషించాను.

వాళ్లు ఊరెళ్లిపోయాకా తగలేసిన సామానులిస్టు చాంతాడంత తేలింది. నా బండే కాక, పక్కవాళ్ల బండి టైర్లకు సూదులు గుచ్చడంతో టైర్లు పంచరయ్యాయి.

టీవీ రిమోటు, సోఫా సెట్టు, కాలింగ్ బెల్లు, వాష్ బేసిన్ అన్నీ వాళ్ల టార్గెట్లయ్యాయి.

నేను తిడతానని, మా సుప్రియ, ఇంకా కొన్ని సామానుల లిస్టు నా దృష్టికి రానీయలేదని నా అనుమానం!

భూకంపం వచ్చిన ఏడాదికి మళ్లీ సునామీ వస్తోందంటే ఎవరు వణికి చావరు? ఆ దెబ్బ నుండీ కోలుకుని, వస్తువుల రిపేర్లకి చాలా రోజులు పట్టింది. మళ్లీ జరిగే ఈ దాడి నుండీ.. ఎలా తప్పించుకోవాలి?

సడన్‌గా గుర్తొచ్చింది. పక్కిల్లు ఖాళీగా ఉండడమే కాక, ఆ తాళం కూడా నా దగ్గరే ఉందని.

చటుక్కున లేచి ఒక్కో సామాను ఆ ఇంట్లోకి చేర్చాను. ఇలా చేస్తే అన్నయ్య వాళ్లు బాధపడతారంటున్న సుప్రియ మాటలు లెక్క చేయలేదు. ప్రస్తుతానికి ఇంట్లో కుర్చీలు, ఫ్రిజ్ లాంటి అత్యవసర వస్తువులు మాత్రమే ఉన్నాయి.

ఈసారి నేను స్టేషనుకెళ్లే పని లేకుండానే వాళ్లే ఆటోలో వచ్చేశారు.


వచ్చిరాగానే నమస్తే పెడుతున్న పండుని, బుజ్జిని చూసి నిజంగా... ఆశ్చర్యపోయాను. కాళ్లు, చేతులు కడుక్కొని వచ్చి బుద్ధిగా కూర్చున్నారు.

బుజ్జి తన బ్యాగు తీస్తుంటే మళ్లీ రంగు జల్లుతుందేమోనని భయపడి వెనక్కి జరిగాను. ఆ ప్రమాదమేమీ లేకుండా డ్రాయింగు బుక్, పెన్సిళ్లు తీసుకుని బొమ్మలేసుకుంటోంది. పండు ఇంగ్లీషు పేపర్ చదువుతున్నాడు.

ఇది కలయా! నిజమా! వైష్ణవ మాయా! వీళ్లలో ఇంత మార్పా..!! లేక ఇదంతా తుఫాన్ ముందు ప్రశాంతతా?

నా గందరగోళాన్ని గమనించిన సత్యం నా భుజం తట్టాడు.

"నువ్వు చూస్తున్నది నిజమే బావా! నా పిల్లలు నిజంగానే మారారు. అందుకే ఈసారి ధైర్యంగా రాగలిగాను. కిందటిసారి జరిగిన దానికి నీ మొహం చూడలేననుకున్నాను. బట్టల షాపులో వాళ్లు చేసిన అల్లరికి పన్నెండు వేలు దారపోశాను. దాంతో నా కళ్లు తెరుచుకున్నాయి. వాళ్లని అదుపులో పెట్టకపోతే నా చేయి దాటిపోతారని గ్రహించుకున్నాను."



"అందుకే బాగా స్ట్రిక్టు రూల్సున్న స్కూల్లో చేర్పించాను. అల్లరికేమాత్రం అవకాశం లేకుండా వాళ్లని ట్యూషన్ ఆ తర్వాత పెయింటింగ్, మ్యూజిక్ క్లాసులు, కరాటే అంటూ వాళ్లని ఊపిరి తీసుకునే టైము లేకుండా కాలంతో పాటు పరుగులు పెట్టిస్తున్నాను."

"ఇక స్కూల్లో కూడా ఏమాత్రం డిసిప్లిన్ తప్పినా విరగదీస్తున్నారు. అందుకే సంవత్సరం తిరిగేసరికి నా పిల్లలు ఇంతలా మారేరు" అన్నాడు మెరిసే కళ్లతో.

హతవిధీ! మునుపటి పిల్లలే అనుకుని, సామానంతా కష్టపడి పక్కింట్లో చేర్చాను. "అయ్య బాబోయ్! మళ్లీ వెనక్కు తేవాలంటే నా ఒక్కడి వల్లా కాదు. మా సత్యాన్ని బ్రతిమాలి సాయం పట్టమనాలిసిందే"

చుట్టూ పరికించి చూసి.. అడిగాడు "సామాన్లన్నీ ఏవి బావా!" అంటూ.

నేను జవాబు చెప్పడానికి నీళ్లు నమిలాను. సాయం కోసం సుప్రియ వైపు చూస్తే మూతి తిప్పుకుని వెళ్లిపోయింది.

స్నానాలు, టిఫిన్లు అయిపోయి రిఫ్రెష్ అయ్యాకా సామాను తెచ్చుకుందుకు సాయం రమ్మని ఒకటొకటిగా చేరేయసాగాను.

అడక్కుండానే మాకు సాయం చేస్తున్న పండు, బుజ్జిలను చూసి నోరు తెరిచాను. "అయ్య బాబోయ్..! వీళ్లు నిజంగా ఆ పిల్లలేనా..." అనుకుని ఆశ్చర్య, ఆనందాలలో మునిగి తేలాను.

చుట్టమై వచ్చి.. దెయ్యమై పడతారన్న సామెతను ఫస్టు టైము నిరూపించినా, మా గడుగ్గాయిలు ఆ సామెత ఎల్లవేళలా నిజం కాదని రుజువు చేశారు. అయినా మనసులో వీరిది నిజం మార్పేనా! అని ఏ మూలనో చిన్న అనుమానం. పండుగాడిని నిలదీశాను- "నిజం చెప్పరా.. ఇంత మార్పు నీలో ఎలా వచ్చిందంటూ"

"మా నాన్న హాస్టలుకి తీసుకెళ్లి ఒక రోజంతా మా ఇద్దరినీ అక్కడుంచాడు. మేము మాట వినక అల్లరి చేస్తే ఆ హాస్టల్లో పడేసి అమ్మ, నాన్న వేరే ఊరికి వెళ్లిపోతామన్నారు. ఆ బాత్రూములు, భోజనాలు, పడకలు, ఆ మనుషులు చూస్తుంటేనే భయమేసింది మావయ్యా... ఇక ముందు అల్లరి చేయక బుద్ధిగా ఉంటామని నాన్నకి ప్రామిస్ చేశాం. అప్పటి నుండీ మాకు తెలీకుండానే క్రమశిక్షణ అలవడింది."

సత్యాన్ని అడిగాను. "వాళ్లని అంతగా భయపెట్టిన హాస్టలు ఏం హాస్టలురా!" అని.

"ఓ ... నీకు తెలిసిందా! ఆ విషయం. మరేం లేదు బావా! పేద విద్యార్థులకు గవర్నమెంటు ఏర్పాటు చేసిన హాస్టలు, దాని స్టాండర్డు ఎలాటిదో నీకు తెలిసే ఉంటుంది. నాకు తెలిసున్న ఫ్రెండ్ ద్వారా అందులో ఉంచాను. దెబ్బకు దెయ్యం దడిసింది"

'అయ్య బాబోయ్! నువ్వు సామాన్యుడివి కావురా బాబూ' అనుకున్నాను వాడి తెలివికి విస్తుబోతూ.

## పక్కా ప్రొఫెషనల్

ఇటీవల షారుఖ్-సల్మాన్‌ల మధ్య జరిగిందని తెగ వార్తలు వచ్చాయి కదా! ఈ గొడవ కారకురాలైన కత్రినా కైఫ్ సల్మాన్‌కి మంచి 'ఫ్రెండ్' అని అందరికీ తెలుసు. అయితే తను పర్సనల్ విషయాలకన్నా ప్రొఫెషనల్‌గానే బావుంటానని రుజువుచేస్తూ కత్రినా- షారుఖ్‌తో కలిసి నటించేందుకు ఓ సినిమాని సైన్ చేసి బాలీవుడ్‌ని ఆశ్చర్యపరిచింది. అవును మరి, అనవసర గొడవల వల్ల సినిమాలు వదలుకుంటే ఎలా? కత్రినా తెలివితేటలకి అంతా విస్తుపోతున్నారు.